

న్యూస్ బాక్స్

వ్యాసరచన పోటీలు

కాసిపేట, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ఇంధన వనరుల పునరుత్పాదకత పై విద్యార్థులకు మండల స్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించామని మండల నోడల్ ఆఫీసర్ రాథోడ్ రమేష్ తెలిపారు. బుధవారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాంబ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

దండేపల్లి, నవంబరు27 (ఆంధ్రజ్యోతి): కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ (డీ ఆర్‌డీవో) అధికారి కిషన్ సూచించారు. ముత్యంపేట, నెల్కివెం కటాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఐకేపీ డీపీఎం వేణు, ఐకేపీ ఏపీఎం బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతులకు అవగాహన

బెల్లంపల్లి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): అధిక సాంద్రత పద్ధతితో పత్తిని సాగు చేస్తే లాభాలపై రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కోట శివకృష్ణ బుధవారం అవగాహన కల్పించారు. జాతీయ పత్తి పరిశోధన సంస్థ నాగ్‌పూర్, కేవీకే ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.. కార్యక్రమంలో శాస్త్రవేత్త తిరుపతి పాల్గొన్నారు.

వన్యప్రాణులకు రక్షణేది..?

జిల్లాలో వన్యప్రాణులకు రక్షణ కరువైంది. అటవీ ప్రాంతాల్లో వేటగాళ్లు ఉచ్చులు, విద్యుత్ తీగలు అమర్చి వన్యప్రాణులను వధిస్తున్నారు. కొన్నిసార్లు వీటి బారిన పడి పశువులు సైతం మృత్యువాత పడుతున్నాయి.



జైపూర్ మండలం ముదిగుంట అటవీ ప్రాంతంలో మృతిచెందిన గేదె (ఫైల్)

- అడవుల్లో విచ్చలవిడిగా విద్యుత్ కంచెలు
- మృత్యువాత పడుతున్న మూగజీవాలు
- క్రూర మృగాలకూ పొంచి ఉన్న ప్రమాదం
- జిల్లాలో తరుచుగా సంచరిస్తున్న పెద్ద పులులు

మంచిర్యాల, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): అటవీశాఖ సిబ్బంది నిర్లక్ష్యం, వేటగాళ్ల చర్యల కారణంగా అడవుల్లో వన్యప్రాణులకు రక్షణ పూర్తిగా కొరవడింది. అడవుల్లో ఏర్పాటు చేస్తున్న విద్యుత్ కంచెల కారణంగా జిల్లాలో ఎక్కడో ఒకచోట మూగజీవాలు బలవుతున్న సంఘట నలు ఇటీవలి కాలంలో తరుచుగా చోటు చేసుకుంటున్నాయి. అడవుల్లో విద్యుత్ వైర్లు, ఉచ్చులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అటవీశాఖ అధికారులు చెబుతున్నా అవి క్షేత్రస్థాయిలో అమలుకావడం లేదు. దీంతో విద్యుత్ కంచెలకు తగిలి మూగజీవాలు ప్రాణాలు వదులున్నాయి. అడవుల గుండా వెళ్లే విద్యుత్ వైర్లకు తొడుగులు ఏర్పాటు చేయాలనే నిబంధన ఉన్నప్పటికీ విద్యుత్ శాఖ ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం విద్యుత్ కంచెల ఏర్పాటుకు దోహదపడుతోంది.

కొరవడిన పర్యవేక్షణ..

అడవుల్లో నిత్యం పర్యటిస్తూ విద్యుత్ కంచెలు, ఇతర ఉచ్చులు అమర్చకుండా జాగ్రత్తలు తీసుకోవలసి ఉండగా, అటవీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా నిండు ప్రాణాలో గాల్లో కలుస్తున్నాయి. సిబ్బంది పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాల్సిన పై అధికారులు కూడా ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అడవులను, వన్యప్రాణులను స్మగ్లర్లు, వేటగాళ్ల బారి నుంచి కాపాడటం కోసం అటవీశాఖ ట్రాకింగ్ కెమెరాలు ఏర్పాటు చేస్తోంది. వన్యప్రాణుల కదలికలను గుర్తించి, అవసరమైన రక్షణ చర్యలు చేపట్టేందుకు ట్రాకింగ్ కెమెరాలు సిబ్బందికి ఎంతగానో ఉపయోగపడాయి. కెమెరాల ఏర్పాటుతోపాటు యానిమల్ ట్రాకర్లు, బేస్ వాచర్లు అడవుల్లో సంచరిస్తుంటారు. టైగర్ మా నిటరింగ్ సెల్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయగా, ఆ సిబ్బంది సైతం అడవుల్లో సంచరిస్తుం టారు. అయితే ఇన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా అడవుల్లో ఏర్పాటు చేస్తున్న విద్యుత్ కంచెలు, ఉచ్చులు సిబ్బంది దృష్టికి రాకపోవడం వారి పనితీరును తెలియజేస్తోంది.

పంట చేలను రక్షించుకునేందుకు..

అటవీ ప్రాంతాల్లోని పంటచేలను వన్యప్రాణుల నుంచి రక్షించుకునేందుకు కొందరు రైతులు అక్రమంగా అడవుల్లో విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తుంటారు. రైతులేగాక వన్యప్రాణుల వేట కోసం వేటగాళ్లు కూడా విద్యుత్ కంచెలతోపాటు ఉచ్చులు ఏర్పాటు చేసిన దాఖలాలు జిల్లాలో కోకొల్లలుగా ఉన్నాయి. అలా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ కంచెలకు తగిలి మూగజీవాలు..

మిగతా 7లో

అసంపూర్తిగా ఆర్వోబీలు

- ఏళ్లు గడుస్తున్నా పూర్తి చేయని అధికారులు
- నిత్యం ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

6



కొలువే లక్ష్యం

- ఉద్యోగ సాధనలో గ్రంథాలయాల తోడ్పాటు
- పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు శ్రమిస్తున్న యువత
- ఆత్మవిశ్వాసంతో రోజూ గంటల తరబడి పుస్తకాలతో కుస్తీ

7



గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులు

ఆన్‌లైన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

కోటపల్లి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించి ఆన్‌లైన్ డాటా ఎంట్రీ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జడ్పీ సీఈవో గణపతి అన్నారు. కోటపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న ఆన్‌లైన్ ప్రక్రియను బుధవారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పురుషోత్తం నాయక్ , ఎంపీడీవో సత్యనారాయణ , డిప్యూటి తహసీల్దార్ నవీన్,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.


డేటా ఎంట్రీని పరిశీలించిన ఆర్డీవో

తాండూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): తాండూర్ ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఎంట్రీని బుధవారం ఆర్డీవో హరికృష్ణ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ తప్పులు లేకుండా వివరాలను డాటా ఎంట్రీ చేయాలన్నారు. డాటా ఎంట్రీలో నిర్లక్ష్యం చేయవద్దని, రోజుకు 30 నుంచి 40 ఫారాలను డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీవో శ్రీనివాస్, డీటీ ప్రసాద్ ఉన్నారు.

పోస్టులు భర్తీకి చర్యలు తీసుకోవాలి

బెల్లంపల్లి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : సింగరేణిలో మెరిట్‌కు దగ్గరగా ఉన్న వారితో పోస్టులు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు అన్నారు. సంఘం కార్యాలయం ఆవరణలో బుధవారం నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం మైనింగ్ రాడ్ డ్యూటీ ట్రనీ , జూనియర్ మైనింగ్ ఇంజనీరిగ్ ట్రైనీ పోస్టుల భర్తీకి మార్చి 2024లో నోటిఫికేషన్ ఇచ్చిందని చెప్పారు. అర్హులైన వారు రెండింటకి దరఖాస్తులు చేసుకుని పరీక్షలు రాశారని, సర్టిఫికెట్ వెరిఫికేసన్ కూడా కొనసాగిందన్నారు. కానీ రెండింటికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఎంపికైతే బ్యాక్‌లాగ్ పోస్టులు మిగిలిపోయే పరిస్థితి ఉందన్నారు. సింగరేణి యాజమాన్యం వెంటనే బ్యాక్‌లాగ్ పోస్టులను ఉంచకుండా క్వాలిఫై మెరిట్‌కు దగ్గరగా ఉన్న వారితో భర్తీ చేయాలని కోరారు. సమావేశంలో చాంద్‌పాషా, మణిరాంసింగ్, మహేందర్, రాజేందర్, మనోహర్, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి హత్య .. కొమ్మెరలో విషాదం



శ్రీకాంత్‌గౌడ్(ఫైల్)

చెన్నూరు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): చెన్నూరు మండలం కొమ్మెర గ్రామానికి చెందిన ముత్యాల శ్రీకాంత్‌గౌడ్(26) అనే యువ కుడిని భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సండ్రపెల్లి గ్రామంలో గుర్తు తెలియని దుండగులు వేటకొడవల్లు, కత్తులతో దాడి చేసి హత మార్చారు. గ్రామస్థుల కథనం ప్రకారం.. కొమ్మెర గ్రామానికి చెందిన శ్రీకాంత్‌గౌడ్‌కు హార్వెస్టర్ ఉంది. హార్వెస్టర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సండ్రపెల్లి గ్రామ పొలిమేరల్లోని పొలాల్లో వరి కోత పనుల్లో భాగంగా అక్కడ పనిచేస్తున్నది. కాగా శ్రీకాంత్‌గౌడ్ బుధవారం సాయంత్రం సమయంలో తన హార్వెస్టర్‌ను పరిశీలిం చేందుకు గాను పనిచేస్తున్న పొలాల వద్దకు కొమ్మెర నుంచి కారులో బయలుదేరి వెళ్లాడు. కారు పార్కింగ్ చేసి కిందకు దిగుతున్న క్రమంలో అక్కడే అతడి కోసం వేచి ఉన్న దుండుగులు కత్తులు, కొడవళ్లతో అతి కిరాతకంగా పొడిచి హతమార్చారు. హార్వెస్టర్ డ్రైవర్ కేకలు వేయడంతో దుండగులు అక్కడ నుంచి పరారయ్యారు. విషయం తెలుసుకున్న శ్రీకాంత్‌గౌడ్ కుటుంబీకులు సంఘటన స్థలానికి వెళ్లారు. ఈ మేరకు మహాదేవపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు విచారణ చేపడుతున్నారు.

నేరాల నియంత్రణకు తనిఖీలు

కోటపల్లి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణకు నిర్బంధ తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్‌ఐ రాజేందర్ తెలిపారు. బుధవారం కోటపల్లి మండలంలోని పిన్నారం గ్రామంలో కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. కార్యక్రమంలో స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

డేటా ఎంట్రీ పనులు వేగవంతం చేయాలి



జైపూర్‌లో సర్వే డాటా ఎంట్రీ పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మోతిలాల్

జైపూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సమగ్ర ఇంటింటి సర్వే ఫారాల డేటా ఎంట్రీ పనులు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ మోతిలాల్ అన్నారు. మండల కేంద్రంలో జరుగుతున్న డేటా ఎంట్రీ పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డేటా ఎంట్రీలో జైపూర్ మండలం చాలా వెనకబడి ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి డేటా ఎంట్రీ ఆపరేటర్ రోజుకు 30 నుంచి 40 ఫారాలను ఆన్‌లైన్ చేయాలన్నారు. లేకుంటే తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎన్యూమరేటర్లు దగ్గరుండి డేటా ఎంట్రీని చేయించాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని కోటపల్లి గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలల్లోని మెస్ కమిటీ రిజిష్టర్ పరిశీలించి ప్రతి రోజు పిల్లల సంతకాలు, మెస్ సూపర్ వైజర్, ప్రిన్సిపాల్ సంతకాలు చేయా లన్నారు. బియ్యాన్ని పరిశీలించి బియ్యంలో పురుగులు ఉండకుండా శుభ్రం చేసి నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందించాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. సకాలంలో వరిధాన్యం కొనుగోలు చేయాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట ఎంపీడీవో సత్య నారాయణ, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు ఉన్నారు.

జోనల్ స్థాయి జట్టు ఎంపిక పోటీలు



రగ్బీ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

నస్పూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): నస్పూర్‌లోని కేజీఏ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ జోనల్ స్థాయి రగ్బీ అండర్ -14 బాల బాలికల ఎంపిక పోటీలు బుధవారం నిర్వహిం చారు. ఎంపిక పోటీలను ఎస్‌జీఎఫ్ కార్యదర్శి చెరుకు ఫణి రాజా ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాకు చెందిన దాదాపు 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఈ నెల 30 నుంచి వచ్చే నెల 2 వరకు మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో పాల్గొంటారని జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ, ఆవునూరి మహేష్ తెలిపారు. ఈ పోటీల్లో పీఈటీలు కొట్టె దేవేందర్, రాగుల రాజేందర్, వెంకటేష్, ధరణ్, సురేష్, కేజీఏ డిఫెన్స్ కోచ్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో లైబ్రరీని ప్రారంభించిన ఎంఈవో

దండేపల్లి, నవంబరు27(ఆంధ్రజ్యోతి): రూమ్ టూ రీడ్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో దండేపల్లి మండలం రెబ్బనపల్లి ఎంపీఎస్ ప్రభుత్వ పాఠశాలో మండల స్థాయి మోడల్ లైబ్రరీని మండల విద్యాధికారి దుర్గం చిన్నయ్య బుధవారం ప్రారంభించారు. ఎంఈవో ఆయన మాట్లాడుతూ పిల్లల్లో రంగు రంగుల బొమ్మలతో కూడిన కథలు పుస్తకాలు చదవడం వల్ల పఠనాభివృద్ధితో పాటు విద్యార్థులలో ఆలోచన శక్తి విషయ పరిజ్ఞానం పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మంత్రి రాజు, రూమ్ టూ రీడ్ ప్రోగామ్ ఆఫీసర్లు నితిన్ ఠాకూర్, మధు, మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

మున్సిపల్ సమావేశం రసాభాస

- బహిష్కరించిన పాలక మండలి సభ్యులు



కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న చైర్‌పర్సన్, పాలక మండలి సభ్యులు

చెన్నూరు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): చెన్నూరు మున్సిపల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మున్సిపల్ సర్వసభ్య సమాఏశం రసాభాసగా కొనసాగింది. మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ వ్యవహార శైలిని నిరసిస్తూ మున్సిప్ చైర్‌పర్సన్ అర్చనాగిల్డా, వైస్ చైర్మన్ నవాజుద్దీన్‌తో పాటు పాలక మండలి సభ్యులు సమావేశాన్ని బహిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చెన్నూరు మున్సిపాలిటీలో కమిషనర్ మురళీకృష్ణ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌తో పాటు పాలక మండలి సభ్యులకు కనీస గౌరవం ఇవ్వడం లేదన్నారు. కౌన్సిలర్లు పట్టణంలోని ప్రజల సమస్యలను దృష్టికి తీసుకువెళితే పట్టించుకోవడం లేదన్నారు. పాలకమండలి సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎనిమిది మంది పారిశుధ్య కార్మికులను తొలగించడంపై వారు ప్రశ్నించారు. అనంతరం చైర్‌పర్సన్ అర్చనగిల్డా,వైస్ చైర్మన్ నవాజుద్దీన్‌తో పాటుపాలక మండలి సభ్యులు జిల్లా కేంద్రానికి చేరుకుని కలెక్టర్ కుమార్ దీపక్‌కు కమిషనర్‌పై ఫిర్యాదు చేశారు.

ట్రస్మా జిల్లా కార్యవర్గం



ఎన్నికైన ట్రస్మా జిల్లా కార్యవర్గం

నస్పూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల జిల్లా ట్రస్మా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ట్రస్మా జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం నస్పూర్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడుగా అబ్దుల్ అజీజ్, కార్యదర్శిగా శ్యాం సుందర్ రెడ్డి, ట్రెజరర్‌గా కృష్ణారెడ్డి, అసోసియేట్ ప్రసిడెంట్‌గా రేగళ్ల ఉపేందర్, గౌరవ అధ్యక్షుడిగా బత్తిని దేవన్న ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులుగా శ్రీనివాస్, జార్జ్, మీడియా కార్యదర్శిగా అంబాల రాజ్ కుమార్, జిల్లా మహిళా ఇన్‌చార్జీగా రజనీ, వైస్ ప్రసిడెంట్లులుగా రాజన్న, శ్రీధర‌రెడ్డి, జోబిన్, విష్ణువర్ధన్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా మణికంఠ సుఫియాన్, సన్నీ, రవీందర్ ఎన్నికయ్యారు. నూతన కమిటీని ఏకగ్రీవంగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు అనంతరెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మల్లెత్తుల రాజేంద్రపాణి సమక్షంలో ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు రామచంద్రరెడ్డి, ఉపాధ్యాక్షుడు మల్లయ్య, చిందం చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు ఖైదం రామకృష్ణ, కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అటవీ ఉత్పత్తులపై ఆదివాసీలకు అవగాహన

కాసిపేట, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : అటవీ ఉత్పత్తులపై సెంటర్ ఆఫ్ పీపుల్ ఫారెస్టు ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కవిత ఆదివాసీలకు అవగాహన కల్పించారు. దేవాపూర్ పంచాయతీలోని పెద్దాపూర్ కొలాంగూడ, పోలుగూడ, జెండాగూడలో బుధవారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. అటవీ ఉత్పత్తులపై ఆదివాసీలు హక్కులు కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో కొలాంగి రిజనులు, మహిళలు పాల్గొన్నారు.

కేంద్రమంత్రిని కలిసిన ఎంపీ



మంత్రి నితిన్ గడ్కరీని సన్మానిస్తున్న పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ

మందమర్రిటౌన్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడర్కరీని మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మర్యాద పూర్వకంగా బుధవారం ఢిల్లీలో కలిశారు. రాష్ట్రంలో రోడ్ల సదుపాయాలు మెరుగు పర్చడంతో పాటు కొత్త రోడ్ల నిర్మాణంపై మంత్రికి విన్నవించారు. అనంతరం మంత్రిని సన్మానించారు. కాగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను బుధవారం ఢిల్లీలో వంశీకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు.

సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన

నస్పూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఆరు గ్యారంటీలు, అభివృద్ధి కార్యక్రమాలపై సీతారాంపల్లి, తీగల్ పహాడ్ ల్లో బుధవారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ నెల 19 నుండి డిసెంబరు 7 వరకు ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా కళాయాత్ర కొనసాగుతుందని కళాకారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సారది కళాకారులు లావుడ్యా రమేష్ (టీం లీడర్) మామిళ్ళ లచ్చన్న, గొడిసెల కృష్ణ, సల్లూరి కృష్ణ, రామటెంకి రాజా తిరుపతి, వావిలాల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రహదారి సౌకర్యాలను మెరుగు పరుస్తాం

కాసిపేట, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : దేవాపూర్‌లో రహదారులు నిర్మించి సౌకర్యాలు కల్పిస్తామని ఓరియంట్ సిమెంట్ కంపెనీ హెడ్ బాల గిరిధర్ అన్నారు. బుధవారం దేవాపూర్ పంచాయతీ పరిధిలోని అచ్యుత రావు గూడెంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి మాట్లాడా రు. కార్యక్రమంలో గ్రామపటేల్ అచ్యుత్‌రావు, హెచ్‌ఆర్ జీఎం ఆనంద్ కులకర్ణి, గిరిజన సంఘాల నాయకులు జనార్ధన్, రాందాస్ పాల్గొన్నారు.

పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలి

కాసిపేట, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : శీతాకాలంలో దొబ్బరోగం బారిన పడి గొర్రెలు, మేకలు మృతిచెందుతాయని, దీన్ని నివారించేందుకు చేపట్టిన ఉచిత వ్యాక్సిన్‌లను పోషకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శంకర్ అన్నారు. బుధవారం ముత్యంపల్లిలో ఉచిత దొబ్బరోగ నివారణ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. .కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి సరిత, సిబ్బంది శ్యాం, రవీందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రత్యేకాధికారిగా సాంబశివరావు

కాసిపేట, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : కాసిపేట మండల ప్రత్యేకాధికారిగా ఫిషరీష్ ఏడీ సాంబశివరావు బుధవారం బాద్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన డీటీడీవో గంగారం సస్పెన్షన్‌లో ఉండడంతో సాంబశివరావును ప్రత్యేకాధికారిగా నియమించారు. మండల అధికారులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణసింగ్ తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు

తాండూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : తాండూర్ మండలానికి చెందిన నాయకులు బుధవారం పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను హైదరాబాద్‌లో కలిశారు. దళిత ఆదివాసీ రాష్ట్ర కార్యదర్శి గొర్లపల్లి వెంకటేష్, మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు ఆకుల తిరుపతిలు హైద్రాబాద్‌లోని గాంధీ భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

అనారోగ్యంతో అంగన్‌వాడీ టీచర్ మృతి

బెల్లంపల్లిరూరల్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లంబాడితండా గ్రామపంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రం 190లో టీచర్‌గా పని చేస్తున్న ఖమ్మంమెట్ల రమాదేవి (45) అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. బెల్లంపల్లి పట్టణంలోని శంషీరగ్‌నగర్‌కు చెందిన రమాదేవి ఆరు నెలలుగా క్యాన్సర్‌తో బాధపడుతుంది. మూడు రోజుల క్రితం హైదరాబాద్ లోని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందింది.

క్రైం కార్నర్

డబ్బులు దొంగిలించిన నిందితుడి అరెస్టు



మాట్లాడుతున్న ఏసీపీ వెంకటేశ్వర్

జైపూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): పది లక్షల రూపాయలు దొంగతనం చేసిన నిందితుడిని అరెస్టు చేసినట్లు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ అన్నారు. ఏసీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. భీమారం మండల కేంద్రానికి చెందిన మూడ్ రాజేందర్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నాడు. అతని వ్యాపార అవసరాల నిమిత్తం జైపూర్ మండల కేంద్రంలోని సాగర్‌రావు కాంప్లెక్స్‌లో ఒక రూమ్ అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. అతని వద్ద డ్రైవర్‌గా పనిచేసే నిట్టూరి మహేష్ అక్టోబరు 8వ తేదీన రాజేందర్ రూ. 10 లక్షలను వ్యాపార అవసరాల నిమిత్తం తన రూమ్‌లో పెట్టుకున్నాడు. రాజేందర్ లేని సమయంలో డ్రైవర్ మహేష్ తాళం తెరిచి రూమ్‌లోకి వెళ్లి రూ. 10 లక్షలు ఎత్తుకెళ్లిపోయాడు. రాజేందర్ డబ్బులు పోయాయని గమనించి డ్రైవర్‌పై అను మానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రాజేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బుధవారం నిందితుడు మహేష్ ఇందారం క్రాస్‌రోడ్డు వద్ద ఉన్నాడనే సమాచారం మేరకు శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, ఎస్‌ఐ శ్రీధర్ వెళ్లి పట్టుకున్నట్లు తెలిపారు. మహేష్ వద్ద ఉన్న రూ. 8,51,200 నగదును , సెల్‌ఫోన్, తాళం చెవిని స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు. కేసును ఛేదించిన సీఐ వేణుచందర్, ఎస్‌ఐ శ్రీధర్, పోలీసులను ఏసీపీ అభినందించారు.

షార్ట్‌సర్క్యూట్‌తో పత్తి వ్యాన్ దగ్ధం



కాలిపోతున్న పత్తి వ్యాన్

కౌటాల, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): కౌటాల-ముత్తంపేట ప్రధాన రహదారి పై బుధవారం పత్తిలోడ్‌తో వెళ్తున్నవ్యాన్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైంది. బెజ్జూరు నుంచి 35క్వింటాళ్ల పత్తిలోడ్‌తో మహా రాష్ట్రకు వెళ్తున్న మినీవ్యాన్ మండలకేంద్రంలోని మినీస్టేడి యం దాటిన తరువాత ఇంజ న్‌లో షార్ట్‌సర్క్యూట్‌తో మంట లు చెలరేగి అంటున్నాయి. క్యాబిన్‌నుంచి చెలరేగిన మంటలు వెనకాల ఉన్న పత్తికి అంటుకుంది. గమనించిన డ్రైవర్ సుధాకర్ వ్యాన్‌ను పక్కకు నిలిపి వేశాడు. విషయం తెలుసుకున్న సీఐ రమేష్, ఎస్సై మధుకర్ సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను నిలిపివేశారు. రెండుగంటల పాటు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అప్పటికే వ్యాన్, పత్తి పూర్తిగా కాలిపోయింది.

ఉరివేసుకుని యువకుడి ఆత్మహత్య

జన్నారం, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మొర్రిగూడ గ్రామంలోని రాఘవేంద్ర ఇండస్ట్రీస్‌లో పనిచేసే బిహార్‌కు చెందిన కూలీ సింటు కుమార్ (22) అనే యువకుడు మంగళవారం రాత్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్‌ఐ రాజవర్ధన్ తెలపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం సింటు కుమార్ బిహార్ నుంచి వసల వచ్చి రాఘవేంద్ర ఇండస్ట్రీస్‌లో పనిచేస్తున్నాడు. ఇక్కడ పనిచేయడం ఇష్టం లేక మద్యానికి బానిసయ్యాడు. తనకు పనిచేయడం ఇష్టం లేదని తన అన్న కమల్ పాస్వన్‌కు ఫోన్ చెసి చెప్పాడు. మంగళవారం రాత్రి 8.30 గంటలకు రాఘవేంద్ర ఇండస్ట్రీస్ పక్కన గల గెస్ట్‌హౌస్ సమీపంలో ఉన్న గేటుకు టవల్‌తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. కుమార్ అన్న కమల్ పాస్వన్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఆసిఫాబాద్‌లో మనస్తాపంతో ఒకరు..



విజయ్‌కుమార్(ఫైల్)

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సందీప్‌నగర్‌కుచెందిన మడావి విజయ్‌కుమార్ (38) మంగళవారం రాత్రి మనస్తాపంతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సైశ్రీకాంత్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. ప్రైవేటుఉద్యోగం చేస్తున్న విజయ్ కుమార్ మద్యానికి బానిసయ్యాడు. మంగళవారం రాత్రి మద్యం కోసం అక్క, బావలను డబ్బులు అడిగాడు. వారు నిరాకరించడంతో ఇంట్లో దూలా నికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కటుంబ సభ్యులు శ్రీకాంత్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు తెలి పారు. మృతుడి భార్య స్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

బెజ్జూరు, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని కాటేపల్లి గ్రామానికిచెందిన జర్పట శ్రీకాంత్(21) పికప్‌వాహనం(బొలేరో) ఢీకొని మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. కుటుంబీకులు తెలిపిన ప్రకారం.. శ్రీకాంత్ బుధవారం ద్విచక్రవాహనంపై పోతెపల్లివైపు వెళ్తుండగా అంగన్‌వాడీ సరుకులతో ఎదురుగా వస్తున్న బొలేరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీకాంత్ తీవ్రంగా గాయపడ్డాడు. శ్రీకాంత్‌ను కాగజ్‌నగర్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందినట్లు తెలిపారు. ఈ విషయమై ఎస్సై ప్రవీణ్‌కుమార్‌ను సంప్రదించగా రోడ్డు ప్రమాదంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

చికిత్స పొందుతూ మృతి

వాంకిడి, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని సోనాపూర్ గ్రామానికి చెందిన తుమ్రం బొజ్జు(48) చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం.. బొజ్జు ఈనెల 25న మద్యం మత్తులో పురుగుల మందు తాగాడు. వెంటనే కుటుంబసభ్యులు మంచిర్యాల ఆసుపత్రిలో చేర్పించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

చోరీకి యత్నించిన ఒకరికి ఏడాది జైలు శిక్ష

గర్మిళ్ల, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని గర్మిళ్ల ఎస్‌బీఐ బ్రాంచ్ బ్యాంకు ఏటీఎంలో చోరీకి యత్నించిన మందమర్రి యాపల్ వాసి ఇప్పనపల్లి శ్రీకాంత్ అనేవ్యక్తికి ఏడాది జైలుశిక్ష విధిస్తూ బుధవారం జూనియర్ సివిల్‌జడ్జి, జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్‌మెజిస్ట్రేట్‌నిరోష తీర్పునిచ్చినట్లు మంచిర్యాల పట్టణ సీఐ ప్రమోద్‌రావు తెలిపారు. శ్రీకాంత్ 2021 జనవరి 26న రాత్రి సమయంలో ఏటీఎంలోకి ప్రవేశించాడు. ఏటీఎం నగదు మిషన్ ధ్వంసంచేసి చోరీకి యత్నించాడు. బ్యాంకుఅధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్‌ఐ కిరణ్‌కుమార్ కేసు నమోదు చేసి చార్జీషీటు దాఖలు చేశారు. నిందితుడిని బుధవారం కోర్టులో హాజరుపర్చగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో శ్రీకాంత్‌కు ఏడాది జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చినట్లు సీఐ తెలిపారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

వేమనపల్లి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బుయ్యారం అటవీ ప్రాంతంలో బుధవారం టాస్క్‌ఫోర్స్‌సీఐ రాజ్‌కుమార్, ఎస్‌ఐ లచ్చన్న, నీల్వాయిఎస్‌ఐ శ్యామ్‌పటేల్ ఆధ్వర్యంలో పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడిచేసి 4వేలలీటర్ల బెల్లంపానకంను ధ్వంసంచేశారు. ఐదులీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారుచేస్తున్న ఇద్దరు మహిళలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

భర్తను కడతేర్చిన భార్య అరెస్టు

కాగజ్‌నగర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): భర్తను కడతేర్చిన భార్యను బుధవారం అరెస్టు చేసినట్లు సీఐ శ్రీనివాస్, ఎస్సై మహేందర్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. విలేజీనెంబరు2లో నివాసం ఉంటున్న దూలాల్ సర్కార్(42)తో సరస్వతికి పదేళ్ల క్రితం వివాహం జరిగింది. భార్య సరస్వతిని దులాల్ నిత్యం తాగివచ్చి వేధించేవాడు. సోమవారం రాత్రికూడా దులాల్ తాగివచ్చి గొడవపడ్డాడు. తాగిన మైకంలో ఉన్న దూలాల్ సర్కార్‌ను.. సరస్వతి ఇంట్లో ఉన్న క్రికెట్‌బ్యాట్‌తో నెత్తిపై కొట్టింది. దీంతో దూలాల్ సర్కార్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఈమేరకు దూలాల్ సర్కార్ బంధువులిచ్చిన ఫిర్యాదు మేరకు సరస్వతి సర్కార్‌ను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు తెలిపారు.



పూర్తి కాని సిర్పూర్(టి) రైల్వే ఓవర్ బ్రిడ్జి



మెట్లు లేని కాగజ్‌నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి

అసంపూర్తిగా ఆర్వోబీలు

కాగజ్‌నగర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): సిర్పూరు నియోజకవర్గంలోని రెండు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలు ఇంకా పూర్తి కావటం లేదు. కాగజ్‌నగర్-సిర్పూరు(టి) మధ్యలోని వేంపల్లి వద్ద నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జి, కాగజ్‌నగర్-ఈసుగాం వెళ్లే ప్రధాన మార్గంలో నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి కాకపోవటంతో ఈ మార్గం గుండా వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సిర్పూరు- కాగజ్‌నగర్ ప్రాంతాలకు మధ్య ఉన్న వేంపల్లి వద్ద 2016లో రూ.30కోట్లతో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. వాస్త వంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు టెండరు ప్రకటించిన రెండేళ్లలో పూర్తి చేయాలి. కానీ నేటికీ పూర్తి కాలేదు.

ఆది నుంచి ఈ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో ఆటంకాలే వస్తున్నాయి. ట్రాక్ మధ్యలో పనులు పూర్తిచేసి స్లాబ్‌లు వేశారు. కిందభాగంలో తరుచూ గేటువేసి ఉండటం, రైళ్లు వెళుతుండడంతో ప్రయాణికులు బ్రిడ్జిపై నుంచి రాకపోకలు చేస్తున్నారు. రోడ్డు సక్రమంగా లేక పోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైల్వే ఓవర్ బ్రిడ్జిపై రోడ్డువేసి రాకపోకలు జరిగేలా చూడాలని ప్రయాణికులు డిమాండు చేస్తున్నారు.

బ్రిడ్జి నిర్మించారు.. మెట్లను మరిచారు..

ఇక పట్టణంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం 2014లో పూర్తి చేశారు. కానీ దీనికి మెట్ల నిర్మాణం పూర్తి చేయక పోవటంతో స్థానికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాగజ్‌నగర్‌కు ఆనుకొని ఉన్న సీబాపుకాలనీ, కాపువాడ, నూరానీమజీదు ఏరియాలున్నాయి. మున్సిపాల్టీ పరిధి లోకి వచ్చిన కూడా కాగజ్‌నగర్‌కు రావా లంటే రైల్వే ఓవర్ బ్రిడ్జిపై నుంచి కనీసం కిలో మీటరు దూరం రావాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయంపై స్థానికులు పలుమార్లు అధికారులకు, నాయకులు వినతిపత్రాలు సమర్పించారు. ఇంత వరకు ఎలాంటి పురోగతి లేదు. 2017లో రైల్వే జీఎం పర్యటన సందర్భంగా కూడా తమకు రైల్వే ఓవర్ బ్రిడ్జికి మెట్లు నిర్మించాలని వినతిపత్రాలు సమర్పించినా ఎలాంటి స్పందన లేదు. ఈ విష యమై డీఈ లక్ష్మినారాయణను సంప్రదించగా రైల్వేఓవర్ బ్రిడ్జి పెండింగ్‌పనులు విషయంలో ఉన్నతాధికారులకు నివేదికలు పంపించినట్లు తెలిపారు. నిధులు విడుదల కాగానే పనులు ప్రారంభిస్తామన్నారు.

బ్రిడ్జి పనులు పూర్తికావడం లేదు..

: విజయ్‌గరామి, కాగజ్‌నగర్



కాగజ్‌నగర్-సిర్పూరు(టి) మధ్యలో ఉన్న వేంపల్లి సమీపంలో రైల్వే ఓవర్‌బ్రిడ్జి వద్ద చేపడుతున్న పనులు పూర్తిగా కావడం లేదు. అధికారులు స్పందించి ఈ వంతెన నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేయాలి. బ్రిడ్జిపై గుంతలమయంగా రోడ్డు ఉంది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉంది.

మెట్లు లేక తంటాలు..: అంబాల ఓదెలు, కాగజ్‌నగర్



కాగజ్‌నగర్ రైల్వే ఓవర్‌బ్రిడ్జి కింద భాగం సమీపంలో ఉన్న కాలనీవాసుల పరిస్థితి దయనీయంగా ఉంది. సీ బాపుకాలనీ, నూరామజీదు కాలనీవాసులు కాగజ్‌నగర్‌కు ఆనుకొని ఉంటారు. కాని కాగజ్‌నగర్‌కు రావాలంటే ఆర్‌వో బి వంతెనపై నుంచి రావాల్సిన పరిస్థితి ఉంది. అధికారులు వెంటనే స్పందించి రైల్వే ఓవర్ బ్రిడ్జికి మెట్లు నిర్మిస్తే ఈ సమస్య తీరుతుంది.

ఆరుగ్యారంటీలపై కళాజాతా

సిర్పూర్(యు), నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో జిల్లాపౌర సమాచారశాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరుగ్యారంటీలపై కళాజాతా ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో క్రిష్ణారావ్, కళాజాతా టీంలీడర్ మోహన్‌నాయక్, బృందంసభ్యులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మండల కార్యవర్గం

జైనూర్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో బుధవారం ఆర్యవైశ్య మండలకార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఆర్యవైశ్య అధ్యక్షుడిగా జార్కర్ జానేశ్వర్, ఉపాధ్యడుగా కోటగిరి విశ్వనాథ్, కార్యదర్శిగా కోటల వార్ దత్తు, మహిళకమిటీఅధ్యక్షురాలిగా ముత్యపు స్వరూప రాణి, ప్రధానకార్యదర్శిగా ఎర్రవార్ పద్మ, మండలయువ అధ్యక్షుడిగా జన్నావార్ సుమిత్, ఉపాధ్యక్షుడిగా నాలం సాయి, కార్యదర్శిగా ఎర్రవార్ ఆశీష్ తదితరులను ఎనుకున్నారు. అదేవిదంగా ముఖ్య సలహాదారులుగా ఎర్రవార్ అశోక్, కోటగిరి శ్రీనివాస్, టి అశోక్, అర్ దేవిదాస్, కె ప్రభాకర్ తదితరులను ఎన్నుకున్నామని ఆర్యవైశ్య నూతన మండలఅధ్యక్షుడు జార్కర్ జ్ఞానేశ్వర్ తెలిపారు.

మాల మహాగర్జన పోస్టర్ల విడుదల

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): డిసెంబరు 1న హైదరాబాద్‌లో నిర్వహించే మాలమహాగర్జన పోస్టర్లను బుధవారం ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాజీ ఎమ్మెల్సీ నారదాసులక్ష్మణ్‌తో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు సొల్లు లక్ష్మి, సుధాకర్, వనజ పాల్గొన్నారు.

ముమ్మరంగా సర్వే ఆన్‌లైన్ నమోదు

సిర్పూర్(టి), నవంబరు 27(ఆంధ్రజ్యోతి): ఇటీవల చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఆన్‌లైన్ నమోదు మండల కేంద్రంలో ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఎంపీడీవో, తహసీల్దార్, ఐకేపీ కార్యాల యాల్లో ఆన్‌లైన్ నమోదు చేపడుతున్నారు. ఆన్‌లైన్ నమోదును బుధవారం ఎంపీడీవో సత్యనారాయణ, తహసీల్దార్ శ్రీనివాస్ పరిశీలించారు.

ఊట నీటితో తిప్పలు.. రోడ్డుపైనే వరి కుప్పలు



వరి పొలంలో ఉన్న ఊట నీరు



రోడ్డుపై పెట్టిన వరి కుప్ప

పెంచికలపేట, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా యంత్రాలతో వరికోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. అయితే ఎల్కపల్లి, బొంబాయిగూడ గ్రామాల మధ్య బడుగుల ప్రాంతంలో మాత్రం సహజఅటవీ ఊట నీరు పారుతూనే ఉండడంతో ఈ పొలాల్లోకి వరికోత మిషన్లు కానీ, ట్రాక్టర్లు కానీ వెళ్లలేని పరిస్థితి. దీంతో చేసేదేమి లేక కూలీల సహాయంతో కోసిన వరిని కట్టలుగా కట్టి ఇలా రోడ్డుపై కుప్పగా వేసి ఆరబెతున్నారు. అయితే ఇది ప్రధానరహదారి కావడం వరికుప్ప సగం రోడ్డు వరకు విస్తరించి ఉండడంతో అటుగా వస్తున్న వాహదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిసమయంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా లేక పోలేదు.

సిర్పూర్(యు)లో 7.9డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు

ఆసిఫాబాద్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని సిర్పూర్(యు)లో బుధవారం రాష్ట్రంలోనే అత్యల్పంగా 7.9డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. జిల్లాలోని ఏజెన్సీ మండలాలో రోజురోజుకి ఉష్ణోగ్రతలు తగుముఖం పడుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తిర్యాణిలో 10డిగ్రీలు, కెరమెరిలో 10.7డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చలితీవ్రతతో ప్రజలు చలిమంట కాగుతూ ఉపసమనం పొందుతున్నారు.

మంచిర్యాల: జిల్లాలోని జన్నారం మండలం తపాల్‌పూర్‌లో 12.2డిగ్రీలు, హాజీపూర్‌మండలం ర్యాలీగఢ్‌పూర్‌లో, జన్నారం మండలకేంద్రంలో 12.3డిగ్రీలు, కాసిపేట మండలం కొండాపూర్‌లో 12.6డిగ్రీలు, దండేపల్లి మండలం వెల్గనూరులో 12.8డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

మంత్రి సీతక్కపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

బెజ్జూరు, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ మృతికి మంత్ర సీతక్క కారణమని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని కాంగ్రెస్ నాయకుడు హర్షద్‌హుస్సేన్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్ అయిన వెంటనే మంత్రిసీతక్క స్పందించి జిల్లా అధికారులను అప్రమత్తం చేసిందన్నారు. విద్యార్థినిని ఆసుపత్రిలో చేర్పేలా చర్యలు తీసుకున్న మంత్రి సీతక్కపై ఎమ్మెల్యే ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మంత్రి సీతక్క రాజీనామా చేయాలనడం సబబు కాదన్నారు. మంత్రిపై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. ఆయన వెంట నాయకులు పెంటయ్య, పోశం, రాజేష్, శ్రీహరి, సంజీవ్, తిరుపతి, బక్కన్న తదితరులు పాల్గొన్నారు.



11వ వేజ్‌బోర్డు పింఛన్ అమలు చేయాలి

మందమర్రిటౌన్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): సింగరేణి రిటైర్డు కార్మికులకు 11వ వేజ్‌బోర్డు పింఛన్ అమలు చేయాలని రిటైర్డు కార్మికసంఘం నాయకులు వాసాల శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం మందమర్రి ప్రెస్‌క్లబ్‌లో సమావేశంలో మాట్లాడారు. గోదావరిఖని సీఎంపీఎఫ్ కార్యాలయం పరిధిలో 5వేలమంది రిటైర్డు కార్మికులు ఉన్నారని, కొత్తపింఛన్ పొందక, పాతపింఛన్ రాక కుటుంబాలు తీవ్రఇబ్బందులు పడుతున్నాయ న్నారు. సింగరేణి యాజమాన్యం వెంటనే 11వ వేజ్‌బోర్డు పింఛన్ అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సర్జన్, ఎల్లారం, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం హెడ్‌ఆఫీసు ఎదుట సులభ్ కార్మికుల ధర్నా

● సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

మందమర్రిటౌన్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): సమస్యలను పరిష్కరించాలని బుధవారం కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సులభ్ కాంప్లెక్సుల్లో పనిచేస్తున్న కార్మికులు ధర్నా నిర్వహించారు. ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ దుర్గంధాన్ని భరిస్తూ ప్రజారోగ్యానికి పాటు పడుతున్న సులభ్ కాంప్లెక్స్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సేఫ్టీపరికరాలు అందించాలని, మాస్కులు,బట్టలు,గ్లౌజులు,చీపుర్లు,యాసిడ్ అందించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బ్రహ్మానందం, వెంకన్న, జాఫర్, శ్రీనివాస్, అజయ్, భూమయ్య, నర్సయ్య పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సులభ్ కార్మికులు

నేడు కొత్తగూడెంలో స్ట్రక్చరల్ మీటింగ్

● ఆరేళ్ల తరువాత తొలిసారి సమావేశం

శ్రీరాంపూర్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): ఆరేళ్ల తరువాత నిర్వహించనున్న స్ట్రక్చర్ సమావేశం కోసం సింగరేణి ఉద్యోగులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఎన్నోసమస్యలు పెండింగ్‌లో ఉండగా, వాటి పరిష్కారానికి తాము కృషి చేస్తామని గుర్తింపుసంఘం ఏఐటీయూసీ నాయకులు చెప్తున్నారు. గతేడాది డిసెంబర్ 23న సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఆవిర్భవించింది. అయితే గుర్తింపు సంఘం కాలపరిమితి రెండేళ్లు అని యాజమాన్యం భీష్మించగా, గత గుర్తింపుసంఘం మాదిరిగా తమకు కూడా ఎక్కువసమయం ఇవ్వాలని ఏఐటీయూసీ కోరుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో 11నెలలజాప్యం అనంతరం గత సెప్టెంబరు9న ఏఐటీయూసీకి ధ్రువీకరణపత్రం అందించారు. ఏ గుర్తింపు సంఘమైనా యాజమాన్యంతో ఉద్యోగులహక్కుల గురించి అధికారికంగా మాట్లాడాలంటే ధ్రువీకరణ పత్రం తప్పనిసరి.

సింగరేణిలో యాజమాన్యంతో స్ట్రక్చరల్ సమావేశంజరిగి ఆరేళ్లు గడుస్తోంది. ఈ నేపథ్యంలో తొలుతడైరెక్టర్(పా)తో నేడు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘం ఏఐటీయూసీ పలుపెండింగ్ సమస్యలపై పట్టుబట్టే అవకాశం ఉంది. వాటి పరిష్కారానికి కృషిచేయాలని కోరనున్నారు. మారుపేర్లు, విజిలెన్స్ బాధితులకు వన్‌టైం సెటిల్‌మెంట్‌కింద ఉద్యోగం, ఎస్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు ఇన్సెంటివ్, ఇతరఅలవెన్సులు, ఉద్యోగుల పిల్లలకు ఇస్తున్న స్కాలర్‌షిప్‌ను 20వేలరూపాయల నుంచి50వేల రూపాయలకు పెంచుతూ 2వేలర్యాంకు వరకు ఇవ్వడం, రామగుండంలోని మెడికల్‌కళాశాలలో ఉద్యోగుల పిల్లలకు 25 శాతం ఎంబీబీఎస్‌సీట్లు, మైనింగ్‌స్టాఫ్, ట్రేడ్స్‌మెన్స్‌అండర్‌గ్రౌండ్‌లో పనిచేస్తూఅన్‌ఫిట్ అయితేవారికి సర్ఫేస్‌లో సూటబుల్‌జాబ్, డిస్మిస్ అయినవారికిమరోఅవకాశం కల్పించి ఉద్యోగాలు ఇవ్వడంవంటిసమస్యలు ప్రస్తావించనున్నారు.

పర్యావరణ పరిరక్షణకే మిథనాల్ ప్లాంటు ఏర్పాటు

జైపూర్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకే ఎస్టీపీపీఆవరణలో మిథనాల్‌ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామని ఎస్టీపీపీ ఈడీ ఎన్‌వీ రాజశేఖర్‌రావు పేర్కొన్నారు. బుధవారం ఎస్టీపీపీ అధికారులతో పర్యావరణ పరిరక్షణపై అధికారులతో సమా వేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్లాంటుత్వరలోనే ప్రారంభమవుతుందని, దీనిద్వారా కాలుష్యాన్ని అరికట్టవచ్చని తెలిపారు. ప్లాంటు పరిసరప్రాంతాల్లో పర్యావరణ స్థితిగతులను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ద్వారా డీజీఎం ఎన్విరాన్‌మెంట్ అధికారి వాసుదేవమూర్తి అధికారులకు వివరించారు. కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి చేపడుతున్న మిథనాల్‌ప్లాంటు గురించి వివరించారు. అనంతరం జూన్‌లో పర్యావరణ పరిరక్షణపై నిర్వహించిన క్విజ్‌పోటీల్లో గెలిచినవారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో అధికారులు కె శ్రీనివాసులు, జేఎస్ సింగ్, ప్రసాద్, సుధాకర్, మదన్ మోహన్, అఖిల్‌కపూర్, ఠకూర్ మోహన్‌సింగ్ పాల్గొన్నారు.

సీహెచ్‌పీలో కార్మికుల సంఖ్యను పెంచాలి

రెబ్బెన, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): సీహెచ్‌పీలో కార్మికుల సంఖ్యను వెంటనేపెంచాలని ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, సెంట్రల్‌కమిటీ డిప్యూటీజనరల్ సెక్రెటరీ ఎస్ ప్రకాష్ తెలిపారు. బుధవారం బాయిబాట కార్యక్రమంలో భాగంగా సీహెచ్‌పీని సందర్శించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీహెచ్‌పీలో నెలకొన్న పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించేలా చూడాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇంజనీర్ శ్రావణ్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఏరియాకార్యదర్శి నారాయణ, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గట్టయ్య, రాజన్న, ఈశ్వర్, కృష్ణ పాల్గొన్నారు.



కుట్టు మిషన్‌లను అందజేస్తున్న జీఎం

సింగరేణి ప్రభావిత గ్రామాలను అన్నివిధాలుగా ఆదుకుంటాం: జీఎం

కాసిపేట, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ప్రభావిత గ్రామాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మందమర్రి జీఎం దేవేందర్ అన్నారు. బుధవారం కల్యాణి ఖని మెగా ఓసీపీ ప్రభావిత ప్రాంతమైన గోండుగూడలోని మహిళలకు కుట్టుమిషన్‌లు అందించారు. ఆయన మాట్లాడుతూ సింగరేణి ప్రభావితగ్రామాల్లోని యువకులు, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్వయంఉపాధి పథకాలను ప్రవేశపెడుతు న్నామన్నారు. ఇందులో భాగంగా మహిళలకు రూ.50వేల విలువ చేసే కుట్టు మిషన్ లను అందిస్తామన్నారు. కుట్టుమిషన్ ద్వారా ఉపాధి పొందాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సీఎంవోఏఐ అధ్యక్షుడు రమేష్, కేకే ఓసీపీ ప్రాజెక్టు అధికారి మల్లయ్య, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, గోండుగూడ గ్రామపటేల్ అచ్యుత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వణ్యప్రాణులకు రక్షణేది..?

(5వ పేజీ తరువాయి)

వన్యప్రాణులు ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు తరుచుగా జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల్లో మనుషులు మృత్యువాతపడ్డ సంఘటనలు కూడా ఉన్నాయి. తాజాగా వారం పది రోజుల వ్యవధిలో అడవుల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ కంచెలకు మూడు గేదెలు మృత్యువాత పడ్డాయి. కవ్వాల్ టైగర్ రిజర్వు ఫారెస్టు పరిధిలోని మంచిర్యాల సెక్షన్‌లో వేర్వేరు చోట్ల గేదెలు ప్రాణాలు విడిచాయి. మందమర్రి మండలం సంగ్రోన్‌పల్లి శివారులో పది రోజుల క్రితం రెండు గేదెలు మృతి చెందాయి. అడవిలో ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్ల కారణంగా అవి మృతి చెందినట్లు అటవీశాఖ అధికారులు కూడా గుర్తించారు. కాగా పెద్దపులిని హతమార్చే ఉద్దేశ్యంతోనే విద్యుత్ వైర్లు ఏర్పాటు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. కాగా ఈ ఘటనలో అధికారులు మొత్తం ఆరుగురు వ్యక్తులను దోషులుగా గుర్తించారు. ఇందులో నలుగురిని రిమాండ్‌కు తరలించారు. మిగతా ఇద్దరిని తప్పించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరో ఘటనలో వారం రోజుల క్రితం జైపూర్ మండలం ముదిగుంట అటవీ ప్రాంతంలో అమర్చిన విద్యుత్ వైర్లకు తగిలి అనవేన మల్లేష్‌కు చెందిన గేదె మృతి చెందింది. ఈ విషయమై అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు బాధితుడు తెలిపాడు. వారం గడుస్తున్నా విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లలేదని సమాచారం. దీన్ని గోప్యంగా ఉంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిసింది.

● **పులులకూ పొంచి ఉన్న ప్రమాదం..**

అడవుల్లో ఏర్పాటు చేస్తున్న విద్యుత్ వైర్ల కారణంగా పెద్ద పులులు, చిరుతలకూ ప్రమాదం పొంచి ఉంది. ఇటీవలి కాలంలో జిల్లాలో పెద్ద పులులు సంచరించిన దాఖలాలు ఉన్నాయి. జిల్లాలోని హాజీపూర్, కాసిపేట మండలాల్లో ఇటీవల పులి సంచరించింది. జన్నారం, లక్షెట్టిపేట, మంచిర్యాల, బెల్లంపల్లి అటవీ రేంజ్‌ల పరిధిలోని అడవుల్లో పులి సంచరిస్తూ పశువుల మందలపై దాడి చేసింది. కొంతకాలంగా హాజీపూర్, కాసిపేట మండలాల్లో సంచరిస్తుండగా, ర్యాలీగఢ్ పూర్‌లోని దట్టమైన అడవుల్లో మకాం వేసినట్లు అధికారులు ధృవీకరించారు. ఈ క్రమంలో అడవుల్లో ఏర్పాటు చేస్తున్న విద్యుత్ వైర్లు, ఇతర ఉచ్చుల కారణంగా పులులు మృత్యువాత పడే అవకాశాలు అనేకం ఉన్నాయి. కాగా పులి సంచరిస్తున్న సమయంలో ఐదు కిలోమీటర్ల పరిధిలో అడవుల్లో గాలింపు చర్యలు చేపడుతున్నారు. సాధారణ సమయాల్లో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన

నస్పూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): నస్పూర్ కస్తూర్బా బాలికల విద్యాలయం విద్యార్థులకు బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు వాటి వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ బాల్య వివాహల వలన మానసికంగా శారీరకంగా ఆర్థికంగా నష్టం కలుగుతుందని వివరించారు. పుట్టబోయే పిల్లలు కూడా అనారోగ్యంగా పుట్టతారని, వ్యాధి నిరోదక శక్తి తక్కువగా ఉంటుందని సూచించారు. అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ కృపాబాయి, ప్రోగ్రాం ఆఫీసర్ కాంతారావు, పద్మ, వసుమతి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపాల్ మౌనిక పాల్గొన్నారు.

గర్మిళ్ల, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాల చట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి అవగాహన కల్పించారు. సదస్సులో పాల్గొన్న జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి అర్పితమారంరెడ్డి మాట్లాడుతూ సమాజంలో పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అడ్డుకునేందుకు ప్రభుత్వం కొన్ని చట్టాలను రూపొందించిందని చెప్పారు. దానిలో భాగంగానే బాల్య వివాహాల చట్టం అమలువుతుందన్నారు. న్యాయ సలహాలు, సహాయం కావాలంటే టోల్‌ఫ్రీనెంబర్ 15100ను సంప్రదించాలని సూచించారు. అనంతరం పిల్లల చేత బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సిల్ శ్రీనివాస్, సీడబ్ల్యూసీ మెంబర్ సౌజన్య పాల్గొన్నారు.

జోగాపూర్‌లో 82 పక్షి జాతులు గుర్తింపు



నెన్నెలలో పక్షుల కదలికలను పరిశీలిస్తున్న బృందం సభ్యులు

నెన్నెల, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా నెన్నెల మండలంలోని జోగాపూర్‌లో 82 పక్షి జాతులు, 29 రకాల సీతాకోకచిలుకలు ఉన్నట్లు డబ్ల్యూడబ్ల్యూఎఫ్ బృందం గుర్తించారు. మత్తడివాగు ప్రాజెక్టు ప్రాంతంలో ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ ఫెడరేషన్ బృందం బుధవారం పర్యటించింది. ఈ ప్రాంతంలో సంచరించే పక్షులు, సీతాకోకచిలుకలపై బృంద సభ్యులు అధ్యయనం చేశారు. ఇక్కడ సంచరిస్తున్న అరుదైన పక్షులు, వలస పక్షుల జీవన విధానాన్ని పరిశీలించేందుకు ఫొటోలు తీసుకున్నారు. శీతాకాల విడిది కోసం విదేశీ పక్షులు ఈ ప్రాంతానికి వస్తాయని తెలిపారు. ఆవాసం ఏర్పర్చుకొని సంతానోత్పత్తి అనంతరం తిరిగి వెళ్తా యని చెప్పారు. కార్యక్రమంలో కుశ్నపల్లి, బెల్లంపల్లి ఫారెస్టు రేంజీ అధికారులు దయాకర్, పూర్ణచందర్, డబ్ల్యూడబ్ల్యూఎఫ్ రిసోర్స్ పర్సన్ రాజశేఖర్, బృందం సభ్యులు హర్షవర్ధన్, సోహన్ , బెల్లంపల్లి డివిజన్ ఫారెస్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేపై అపోహలు వద్దు



కులగణన సర్వే వివరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కులగణన సర్వేపై ప్రజలు అపోహలు పెట్టుకోవద్దని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. పట్టణంలో కుల గణన సర్వేను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో కొం దరు కావాలనే కుల గణన సర్వేపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నా రన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా నిలబెట్టేందుకు రాహుల్‌గాంధీ కులగణన సర్వే చేపడుతు న్నారన్నారు. ప్రజలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో హరికృష్ణ, మున్సిపల్ చైర్మన్‌జక్కుల శ్వేత తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

లక్షెట్టిపేటరూరల్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్ అన్నారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమగురుకుల బాలికల కళాశాలలో బుధవారం మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు గాండ్ల సత్యనారాయణ, న్యాయవాదులు రాజేశ్వర్‌రావు, కారుకూరి సురేందర్, శ్రీధర్, పద్మ, రవీందర్, సుమన్‌చక్రవర్తి, ప్రకాశం, శివశంకర్, గణేష్ పాల్గొన్నారు.

కొలువే లక్ష్యం

● ఉద్యోగ సాధనలో గ్రంథాలయాల తోడ్పాటు
● పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు శ్రమిస్తున్న యువత
● ఆత్మవిశ్వాసంతో రోజూ గంటల తరబడి పుస్తకాలతో కుస్తీ

కొలువే లక్ష్యంగా యువత గ్రంథాయాలకు వెళుతూ గంటల తరబడి పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు గ్రంథాలయాల్లో అందుబాటులో ఉండడంతో నిరుద్యోగులు సద్వినియోగం చేసుకుంటూ ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తున్నారు.






గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులు

బెల్లంపల్లి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): వేల రూపాయలు ఖర్చు చేసి ఉద్యోగాల కోసం శిక్షణ పొందలేక జిల్లాలోని పలువురు గ్రంథాలయాలను నమ్ముకున్నారు. గ్రంథాలయాల్లో అందుబాటులో ఉన్న పుస్తకాలను చదివి ప్రభుత్వ ఉద్యోగాలను సాధిస్తున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు గ్రంథాలయాలు దిక్సూచిగా నిలుస్తున్నాయి. జిల్లాలోని పలు గ్రంథాలయాల్లో చదివిన వారు వివిధ శాఖల్లో ప్రభుత్వ కొలువులు సాధించారు.

మూడు చోట్ల ..

జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరులో ఆధునిక గ్రంథాలయాలు ఉన్నాయి. ఈ గ్రంథాలయాల్లో ఆధునిక సౌకర్యాలతో పాటు మౌలిక వసతులు ఉన్నాయి. ప్రతీ గ్రంథాలయంలో మహిళలకు, పురుషులకు విశాలవంతమైన ప్రత్యేక గదులు ఉన్నాయి. అలాగే ఏసీలు, వైఫై , తాగునీరు వంటి సౌకర్యాలు సైతం ఉన్నాయి. బెల్లంపల్లి, చెన్నూరులో ప్రతి రోజు వంద మందికి పైగా వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు వచ్చి చదువుకుంటారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ప్రతి రోజు 300 మందికి పైగా నిరుద్యోగులు వచ్చి ఆయా పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. ఈ గ్రంథాలయంలో చదువుకునేందుకు విశాలమైన గదులు, 25 వేల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి.



కొలువులు కొడుతున్న యువత..

జిల్లాలోని గ్రంథాలయాల్లో చదువుతూ ఎంతో మంది వివిధ శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తున్నారు. ఈ గ్రంథాలయాలు ఎంతో మంది యువత జీవితాలను మారుస్తున్నాయి. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు 12 గంటల పాటు గ్రంథాలయాలు తెరిచి ఉంటున్నాయి. గ్రంథాలయాల్లో చదివి వందలాది మంది యువ త వివిధ శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగాల సాధించారు. ఉపాధ్యాయ, పోలీసు, గ్రూప్స్, ఆర్మీ, అగ్రికల్చర్, విద్యుత్, పంచాయతీరాజ్, గురుకులాలు వంటి ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారు. ఇటీవల విడుదలైన గ్రూప్ 4, డీఎస్సీ ఫలితాల్లో జిల్లాలో 50 మందికి పైగా ఉద్యోగాలు సాధించడం విశేషం. చాలా మంది నిరుద్యోగులు గ్రంథాలయాల్లో మెటీరియల్, పుస్తకాలు, పత్రికలు అందుబాటులో ఉండడంతో పోటీ పరీక్షలు రాసే వారు గ్రంథాలయాలకు వస్తున్నారు.

ప్రభుత్వ కొలువులు సాధించాలనే సంకల్పంతో గ్రంథాలయాలను వేదికగా చేసుకుంటున్నారు. ఎక్కువ మంది గ్రామీణ ప్రాంతాల యువకులతో పాటు పట్టణ ప్రాంతాల్లోనియువత సైతం గ్రంథాలయాలపై ఆసక్తి కనబరుస్తున్నారు. పేద, మధ్య తరగతి నిరుద్యోగులు పట్టణాలకు వెళ్లి వేల రూపాయలు కోచింగ్‌కు ఖర్చు పెట్టలేక స్థానిక గ్రంథాలయాల్లోనే పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ ఉద్యోగాలు సాధిస్తున్నారు.

గ్రంథాలయంలో చదివే ఉద్యోగం పొందాను..

కె.మణి, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు



మాది బెల్లంపల్లి. డీఎస్సీ పరీక్ష కోసం గ్రంథాలయంలో చదివి ప్రభుత్వ ఉపాధ్యా యురాలు ఉద్యోగం సాధించడం సంతో షంగా ఉంది. పస్తుతం వేమనపల్లి మండలంలోని కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యా యురాలుగా విధులు నిర్వహిస్తున్నాను. పరీక్షలకు సంబంధించిన అన్ని పుస్తకాలు, మెటీరియల్ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయి.

యువతకు ఎంతో ఉపయోగం..

విజయ్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు



గ్రంథాలయాలు ప్రస్తుతం యువతకు ఎంతో ఉపయోగంగా ఉన్నాయి. ప్రతి రోజు లైబ్రరీకి వచ్చి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే పుస్తకాలు ఉండడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు చదువుకునే అవకాశం ఉంది. గ్రంథాలయంలో అన్ని వసతులు ఉండడంతో అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా ఉంటుంది.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి..

గోపి, లైబ్రేరియన్, బెల్లంపల్లి



నిరుద్యోగులు, యువకులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి. గ్రూప్స్ తో పాటు వివిద పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయి. గ్రంథాలయంలో ఏసీలతో పాటు ఆన్‌లైన్ క్లాసుల కోసం వైఫై సైతం అందుబాటులో ఉంది.



ముగింపు సభను విజయవంతం చేయాలి

నస్పూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలో ఈ నెల 29న నిర్వహించ తలపెట్టిన కులగణన చైతన్య సదస్సు కార్యక్రమ ముగింపు సభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నీలకంఠేశ్వర్ గౌడ్ కోరారు. నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 29న మంచిర్యాల పట్టణంలోని వైశ్యభవన్‌లో ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరు అవుతు న్నారన్నారు. సమావేశంలో గొల్ల కుర్మ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజన్న యాదవ్, రాజేశం గౌడ్, సమ్ము రాజయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

గూడెంలో కార్తీక సందడి



సామూహిక వ్రతంలో పాల్గొన్న భక్తులు

దండేపల్లి, నవంబరు27 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాస బహుళ ద్వాదశి పురస్కరించుకుని దండేపల్లి మండలం శ్రీసత్యనారాయణ స్వామి దేవాలయంలో భక్తులతో సందడి నెలకొంది. బుధవారం భక్తులు ఉదయం నుంచే వందలాది మంది భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం గోదావరి నదిలో కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకొని సత్యదేవుడిని దర్శించుకున్నారు. సుమారు 310మంది భక్తులు కుటుంబ సమేతంగా శ్రీసత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలను ఆచరించారు.

దండేపల్లి: మ్యాదరిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని మదాపూర్‌లో శ్రీకృష్ణ గోశాలలో మహా రుద్రాభిషేకం, శ్రీహనుమాన్ చాలీసా పారాయణం, సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించారు. దండేపల్లి, జన్నారం, లక్షెట్టిపేట, మంచిర్యాల, ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

జైపూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. మండల కేంద్రంలోని గురుకుల సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల, కేజీబీవీ పాఠశాలను బుధవారం కలెక్టర్ సందర్శించారు. వంట గదులను పరిశీలించి భోజనాన్ని తనిఖీ చేశారు. వంట గదులను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని చెప్పారు. వంట చేసే వారు కూడా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. హాస్టళ్లలో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. హాస్టళ్లలో ఫుడ్‌పాయిజన్ జరుగుతున్న ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. అనంతరం శెట్‌పల్లి, గంగిపెల్లిలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. అనంతరం మండలంలో జరుగుతున్న నేషనల్ హైవే పనులను పరిశీలించారు. పనులను పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ వనజారెడ్డి, ఎంపీడీవో సత్య నారాయణ, కేజీబీవీ ఎస్‌వో ఫణిబాల, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు ఉన్నారు.



జైపూర్ కేజీబీవీ పాఠశాలలో వంట గదిని పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్‌దీపక్

'విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి'

జన్నారం, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వం ప్రజా పాలన అంటూ హడావుడి చేయడం తప్ప మార్పు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఫీజులు బకాయిలు విడుదల చేయడం లేదని దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వసతి గృహాల్లో సరైన ఆహారం అందడం లేదని తెలిపారు. వెంటనే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థులకు అవస్థలు కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు రంజిత్, వాసు, మహేష్, సాయి, రాకేష్, తిరుపతి, రవి, నగేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అడవుల రక్షణకు పాటుపడాలి

- బెల్లంపల్లి అటవీ క్షేత్రాధికారి పూర్ణచందర్



మాట్లాడుతున్న బెల్లంపల్లి అటవీ క్షేత్రాధికారి పూర్ణచందర్

కాసిపేట, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : అడవులను రక్షించి పచ్చని ప్రకృతిని భావి తరాలకు సజీవంగా అందించడంలో ప్రతి ఒక్కరూ పాటుపడాలని బెల్లంపల్లి అటవీ క్షేత్రాధికారి పూర్ణచందర్ అన్నారు. బుధవారం ముత్యంపల్లి అటవీ సెక్షన్ పరిధిలో ఏర్పాటు చేసిన వనదర్శిని కార్యక్రమంలో తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులకు ఆయన అడవి, వన్యప్రాణులపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ అటవీ శాఖ ఆధ్వర్యంలో అడవులు వన్యప్రాణుల సంరక్షణ కోసం పాటు పడుతున్నామన్నారు. చెక్ డ్యాంలు, నీటి కుంటల నిర్మాణాలు చేపట్టి వన్య ప్రాణుల దాహార్తిని తీరుస్తున్నామన్నారు. అడవి సంపదలను కాపాడేందుకు అడవి చుట్టూ కందకాలు తవ్వించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఇటీవల ముత్యంపల్లి అటవీ సెక్షన్ పరిధిలోకి పెద్దపులి రావడం జరిగిందని తెలిపారు. పెద్ద పులి పాదముద్రలను విద్యార్థులకు చూపించారు. అడవులను, వన్య ప్రాణులను ప్రతి ఒక్కరు సంరక్షించాలని అన్నారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలను చెప్పారు. మానవుడి మనుగడ మొక్కలపైనే ఆధారపడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటి ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్‌నాయక్, బీట్ ఆఫీసర్లు శ్రీధర్, యుగేందర్, ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ ఖలీల్, ఉపాధ్యాయులు నాగమల్లయ్య, గణేష్, సుష్మ, మాధురి, స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ

లక్షెట్టిపేటరూరల్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట పట్టణంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను బుధవారం జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జాదవ్ అంబాజీ తనిఖీ చేశారు. వసతుల గురించి ఆరా తీశారు. విద్యార్థినీలకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థినుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. డిసెంబరు 24 నుంచి 31 వరకు తమిళనాడులోని కోయంబత్తూరులో నిర్వహించే జాతీయ స్థాయి సైకిల్ పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తున్న విద్యార్థినులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం రంగు సత్యనారాయణ, హెచ్‌డబ్ల్యూఓ మల్లారెడ్డి, క్రీడల అధికారి జీవరత్నం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

మంచిర్యాల అర్బన్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో బుధవారం సైబర్ క్రైమ్ పోలీసులు విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ సీఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాలు, ర్యాగింగ్, సైబర్ క్రైమ్స్, మత్తు పదార్థాలు, డ్రగ్స్‌పై అవగాహన కల్గి ఉండాలని అన్నారు. సైబర్ నేరాలు జరిగినట్లయితే 1930 నంబర్‌కు కాల్ చేయాలని చెప్పారు. www.cybercrime.gov.in పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

గామీణ వికాస్ యోజనపై..

గర్మిళ్ల, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ తెలంగాణ ఆధ్వర్యంలో బుధవారం గ్రామీణ వికాస్ యోజనపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో డీజీపీ శర్మ గ్రామీణ వికాస్ యోజనపై వివరించారు. అగరబత్తి, చింతపండు ప్రాసెసింగ్, తేనెటీగల పెపకం, కుమ్మరి ఎలక్ట్రిక్ సారెలు, మొబైల్ రిపేరింగ్, ప్లంబర్, ఎలక్ట్రీషియన్ వంటి వాటికి శిక్షణ ఇవ్వడమే కాకుండా ఉచితంగా మిషన్‌లు కూడా ఖాదీ గ్రామీణ పరిశ్రమ అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ శాఖ అధికారి వినోద్, కౌన్సిలర్ మాధవిశ్రీనివాస్, కుమ్మర సంఘం అధ్యక్షుడు గంగాధరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

'అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం'

మందమర్రిటౌన్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇన్‌చార్జీ డాక్టర్ రాజారమేష్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 29న నిర్వహించే దీక్ష దివస్‌లో పెద్ద సంఖ్యలో నాయకులు, ప్రజలు పాల్గొనాలని కోరారు. సమావేశంలో నాయకులు జె రవీందర్, మేడిపల్లి సంపత్ , రాజశేఖర్, రాజ్‌కుమార్, బడికెల సంపత్, కొంగల తిరుపతిరెడ్డి, ఓదెలు, నర్సింహులు, సదానందం పాల్గొన్నారు.

తాండూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): నస్పూర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించే దీక్ష దివస్‌ను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు. నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

భీమారం, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో 29న నిర్వహించే దీక్ష దివస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కలగూర రాజ్‌కుమార్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కేసీఆర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. సమావేశంలో నాయకులు దీపక్, రాము, కిష్టయ్య, వెంకటేశ్వర్లు, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

30న రాష్ట్రస్థాయి పోటీలు

మంచిర్యాల అర్బన్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల క్రీడా సమాఖ్య అధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన దండేపల్లి మండలం రెబ్బనపల్లి గ్రామంలో రాష్ట్రస్థాయి అండర్-17 బాలబాలికల బీచ్ వాలీబాల్ పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాధికారి ఎస్‌యాదయ్య, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ఫణిరాజా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని 32 జిల్లాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కుమరం భీం
జిల్లా వార్తలు
8
గురువారం 28 నవంబరు 2024





ఇచ్చేది అరకొర.. పౌష్టికాహారమెలా?

- పెరిగిన ధరలతో సతమతం
- నెలల తరబడి పెండింగ్‌లో బిల్లులు
- పెరగని వేతనాలు, చాలీచాలని బిల్లులు
- కష్టాల్లో మధ్యాహ్న భోజన ఏజెన్సీలు

బెజ్జూరు, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): సర్కారు బడుల్లో చేరేది ఎక్కువగా పేద కుటుంబాల పిల్లలే. వీరి కోసం ప్రభుత్వం పాఠశాలల్లో ఉచితంగా మధ్యాహ్న భోజనం పెట్టే పథకాన్ని అమలు చేస్తోంది. పౌరసరఫరాల శాఖ ద్వారా సన్నబియ్యాన్ని పిల్లల సంఖ్యను బట్టి ఒకటి నుంచి ఐదు తరగతుల విద్యార్థులకు 100, ఆరు నుంచి పది విద్యార్థులకు 150గ్రాముల చొప్పున ఉచితంగా సరఫరా చేస్తున్నారు. ఆహార పదార్థాలను వండి, వడ్డించేందుకు మహిళా సంఘాలతో ఏజెన్సీలను నియమించి వారికి నెలకు రూ.3000చొప్పున చెల్లిస్తున్నారు. రోజువారీగా విద్యార్థులకు జాతీయ పోషకాహార సంస్థ సూచించిన మెనూ ప్రకారం ఆహారం అందించాలని ప్రభుత్వం నిర్దేశించింది. లక్ష్యం బాగానే ఉన్నా తమకు రోజుకు కనీసం రూ.500కూలి రావడం లేదన్నది ఏజెన్సీల వాదన. సొంత డబ్బుతో సరకులన్నీ కొని పెడితే మూడు నెలలైనా బిల్లులు రావడం లేదంటున్నారు. ధరలు చుక్కలంటుతుంటే మెనూ ఎలా అమలు చేసేదని మధ్యాహ్న భోజన ఏజెన్సీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. గురుకులాల మాదిరిగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు భోజన చార్జీలు పెంచాలని, మెనూ అమలు చేయించాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

● మధ్యాహ్న భోజన లక్ష్యాలు..

ఆకలి బాధ నుంచి దూరం చేయడం, ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు పెంచడం, హాజరు శాతం మెరుగు పరచడం, పౌష్టికాహార లోపాన్ని తగ్గించడం, పిల్లల్లో సామాజిక సమభావన పెంచడంతోపాటు ప్రభుత్వం నిర్దేశించిన మెనూప్రకారం పిల్లలకు భోజనం వడ్డించడం మధ్యాహ్న భోజన లక్ష్యం.

● మూడు నెలలకోసారి చెల్లింపులు..

మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు ప్రతినెలా వేతనాలు మంజూరు కావడం లేదు. జూలైలో వేతనాలు చెల్లించగా అప్పటి నుంచి ఎదురుచూస్తున్నారు. మెనూప్రకారం ఆహారపదార్థాలు కొనడానికి ప్రభుత్వం ముందుగా డబ్బు చెల్లించకపోవడంతో ఏజెన్సీలే సొంతంగా కొనుగోలు చేసి వండి పెడుతున్నాయి. ఆ డబ్బు ప్రభుత్వం నుంచి రావడానికి కనీసం మూడు నెలలు ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఉన్నాయి.

● మెనూ ప్రకారం వండాల్సిన పదార్థాలు..

ప్రభుత్వం రోజువారీగా నిర్దేశించిన మెనూ ఇలా ఉంది. సోమవారం కిచిడి, పలు రకాల కూరగాయలతో కూర, ఉడికించిన గుడ్డు, మంగళవారం అన్నం, సాంబారు, కూరగాయలతో కూర, బుధవారం అన్నం, ఆకుకూర పప్పు, కూరగాయలతో కూర, ఉడికించిన గుడ్డు, గురువారం వెజిటబుల్ బిర్యానీ, కూరగాయలతో కూర, శుక్రవారం అన్నం, సాంబారు, కూరగాయలతో కూర, గుడ్డు, శనివారం అన్నం, ఆకుకూర పప్పు, కూరగాయలతో కూరలు పెట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు వంట కార్మికులకు వేతనం నెలకు కేంద్ర ప్రభుత్వం రూ.1000, రాష్ట్ర ప్రభుత్వం రూ.2000 మొత్తం 3000చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోంది. పాఠశాలల్లో విద్యార్థులకు వండిపెడుతున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు 1నుంచి 5తరగతుల విద్యార్థులకు రూ.5.45, ఆరు నుంచి పది విద్యార్థులకు రూ.8.17, కోడి గుడ్డుకు రూ.5చొప్పున అదనంగా చెల్లిస్తోంది.

● పెరిగిన ధరలతో బెంబేలు...

ప్రస్తుతం అన్నిరకాల వస్తువుల ధరలు అమాంతం పెరగడంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెట్టడం తలకుమించిన భారంగా మారుతోందని ఏజెన్సీ నిర్వాహకులు వాపోతున్నారు. మార్కెట్‌లో నూనే ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటాయి. దీనికి తోడు వివిధ రకాల పప్పు ధరలు మండుతున్నాయి. మొన్నటికి మొన్న కూరగాయల ధరలు కూడా చుక్కలనంటగా, ఇప్పుడిప్పుడే కిందకు దిగి వస్తున్నాయి. పాఠశాలల్లో వండే ఏజెన్సీలకు ధరలకు అనుగుణంగా పెంచుతూ, నెలానెలా బిల్లులు చెల్లించాలని నిర్వాహకులు కోరుతున్నా ఈ విషయంలో ప్రభుత్వం స్పందించడం లేదు.దీంతో అవస్థలు పడుతున్నామని నిర్వాహకులు వాపోతున్నారు.

ధరలు విపరీతంగా పెరిగాయి..

- లక్ష్మీ, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు

కూరగాయలు, ఉప్పు, పప్పు, నూనె, కిరాణా సరకుల ధరలు విపరీతంగా పెరిగాయి. పిల్లల సంఖ్యను బట్టి రోజూ దుకాణాల్లో అప్పు చేసి సరకులు తెచ్చి వంట చేస్తున్నాం. బిల్లులు మాత్రం ప్రభుత్వం నుంచి నెలానెలా రావడం లేదు. డబ్బు వచ్చినా సరిపోక చేతి నుంచి కట్టాల్సి వస్తోంది. అవి కూడా నెలల తరబడి ఆలస్యంగా ఇస్తున్నారు. భోజన చార్జీలు, వేతనాలు పెంచి మాకు న్యాయం చేయాలి.

లోక్ అదాలత్‌కు అధిక కేసులు వచ్చేలా చూడాలి



మాట్లాడుతున్న సీనియర్ సివిల్‌జడ్జి యువరాజ

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): డిసెంబరు 14న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌లో అధికకేసులు పరిష్కారం అయ్యేవిధంగా కృషి చేయాలని జిల్లాన్యాయసేవాధికార సంస్థసెక్రెటరీ సీనియర్ సివిల్‌జడ్జి యువరాజ అన్నారు. డిసెంబరు14న జరుగనున్న జాతీయ లోక్‌అదాలత్‌కు సంబంధించి జిల్లాకేంద్రంలోని జిల్లాన్యాయస్థాన భవనసముదాయంలో జూనియర్ సివిల్‌జడ్జి అనంతలక్ష్మితోకలిసి న్యాయవాదులు, పోలీసుఅధికారులు, అటవీ అధికారులతో ఏర్పాటుచేసిన సమన్వయసమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీమార్గం ద్వారా అధికకేసులు పరిష్కారం అయ్యేవిధంగా కృషిచేయాలన్నారు. లోక్‌అదాలత్‌లో కేసులను రాజీకి వచ్చే విధంగా చేయడం ద్వారా కక్షిదారులు సమయం, డబ్బులు ఆదా చేసుకోవచ్చనితెలిపారు. సమావేశంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్, సీఐలు, అడ్వోకేట్లు రాజీవ్‌రెడ్డి, గణేష్, పోలీసు, అటవీ శాఖాధికారులు పాల్గొన్నారు.

ఉద్యమ స్ఫూర్తితో ప్రజల పక్షాన నిలబడదాం



మాట్లాడుతున్న నారదాసు లక్ష్మణ్‌రావు

ఆసిఫాబాద్ రూరల్, నవంబరు 27 (ఆంధ్ర జ్యోతి): ఉద్యమ స్ఫూర్తితో ప్రజలపక్షాన నిలబడదామని మాజీ ఎమ్మెల్యే నారదాసు లక్ష్మణరావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే కోవలక్ష్మి అధ్యక్షతన తన నివాసంలో ఈనెల 29న నిర్వహించే దీక్ష దివస్ సన్నాహక సమావేశానికి జిల్లాలోని ముఖ్యనాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నారదాసు లక్ష్మణరావు మాట్లాడుతూ 2009లో కేసీఆర్ సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని ఆమరణ నిరాహారదీక్షకు పూనుకొని ఉద్యమాన్ని ఉవ్వెత్తున రగిలించి ప్రజల్లో ఉద్యమస్ఫూర్తిని నింపారన్నారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతికార్యకర్త ముందుండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. కార్యక్రమంలో మాజీజడ్పీచైర్మన్ జనార్దన్‌రాథోడ్, పీఏసీఎస్ చైర్మన్ అలీబిన్ అహ్మద్, సంజీవ్, నాయకులు అజయ్‌కుమార్, ద్రుపతాబాయి, సౌందర్య అన్వార్, రవి, సాజీద్, రవీందర్, యూసుఫ్, కలాం, హకీం పాల్గొన్నారు.

బాల్య వివాహముక్తభారత్ కార్యక్రమంలో పాల్గొన్న డీసీపీవో



కార్యక్రమంలో పాల్గొన్న డీసీపీవో మహేష్

ఆసిఫాబాద్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): దేశరాజధాని ఢిల్లీలో బుధవారం జరిగిన బాల్య వివాహముక్త్ భారత్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లాతరపున జిల్లాల బాలలసంరక్షణాధికారి బూర్లమహేష్ పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్ర మానికి కేంద్రమహిళా, శిశుసంక్షేమశాఖ మంత్రి అన్నపూర్ణాదేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలను రూపు మాపేందుకు దిశానిర్దేశం చేశారు.

వాంకిడి బంద్ విజయవంతం



వాంకిడిలో మూసిఉన్న దుకాణాలు

వాంకిడి, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): వాంకిడి ఆశ్రమపాఠశాల విద్యార్థిని శైలజమృతికి సంతాపంగా మాలిసంఘం, విద్యార్థి సంఘాలు బుధవారం ఇచ్చిన బంద్ మండలంలో సంపూర్ణంగా జరిగింది. మండల కేంద్రంలో కిరాణదుకాణాలు, హోటళ్లు, వ్యాపారసంస్థలు, ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థలు బంద్‌పాటించాయి. మండలకేంద్రంలోని జ్యోతిబాఫూలే విగ్రహం ఎదుట మాలి సంఘం నాయకులు సంతాపాన్ని వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇల్లు, అయిదు ఎకరాల భూమి, రూ.50లక్షలఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, బాబురావు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఉద్యోగికి పదవీవిరమణ తప్పనిసరి: ఎమ్మెల్సీ



హెచ్‌ఎం దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ దండె విఠల్

కౌటాల, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): ప్రతీఉద్యోగికి పదవీ విరమణ తప్పదని ఎమ్మెల్సీ దండెవిఠల్ అన్నారు. మండలంలోని మొగడ్‌దగడ్ ఆశ్రమ ఉన్నతపాఠశాల హెచ్‌ఎం పోర్తెట్టి హనుమంతు పదవీవిరమణ సన్మానకార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యోగులకు పదవీవిరమణ సర్వసాధారణమన్నారు. వారిఅనుభవం, సేవలుభవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. పదవీవిరమణ అనంతరం శేష జీవితాన్ని కుటుంబసభ్యులతో ఆనందంగా గడపాలని అన్నారు. కార్యక్రమంలో గణపతి, నానయ్య, కృష్ణ పాల్గొన్నారు.

పులి కదిలికలపై అప్రమత్తంగా ఉండాలి



కూలీలకు అవగాహన కల్పిస్తున్న అటవీ అధికారులు

బెజ్జూరు, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): పులి కదిలికలపై అప్రమత్తంగా ఉండాలని బీట్ అధికారి సాగరిక, మురళీ అన్నారు. మండలంలోని సలుగుపల్లి, జైహింద్‌పూర్ గ్రామాల పరిధిలోని అటవీప్రాంతంలో పులి సంచరిస్తుందని, ప్రస్తుతం పత్తి ఏరివేతకాలం కావడంతో పంట పొలాల్లో రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గుంపులు గుంపులుగా వెళ్లాలని సూచించారు. అటవీప్రాంతంలో పులి అటుఇటు తిరుగుతూ ఉంటుందని, ఈక్రమంలో ప్రమాదం పొంచి ఉండే అవకాశం ఉన్నందున గుంపులుగా ఉంటూ రైతులు వ్యవసాయ పనులకు వెళ్లాలని సూచించారు. సలుగుపల్లి అటవీప్రాంతంలో ఉదయం పులి అడుగు జాడలు కనిపించడంతో బాటసారులు అధికారులకు సమా చారం అందించగా వారు పరిశీలించి ప్రజలను అప్రమత్తం చేశారు. రైతులతో మాట్లాడి అప్రమత్తంగా ఉండాలని కోరారు.

సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో మెరిసిన విద్యార్థులు



ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): మెదక్‌జిల్లాలోని ముసాయిపేటలో ఈనెల23,24తేదీల్లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అంతర్‌జిల్లాల సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఆసిఫాబాద్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థుల ప్రతిభ కనబర్చారు. విద్యార్థులు శ్రీకాంత్, కార్తీక్, శ్రావణ్, యువరాజ్, నాగరాజు, ఉమాకాంత్, విష్ణు కాంస్యపతకం సాధించారు. ఈసందర్భంగా డీఈవోయాదయ్య, ప్రిన్సిపాళ్లు యాదగిరి,రహీం,శంకర్,పీఈటీ,పీడీలు యాదగిరి, ప్రసాద్, కిరణ్‌కుమార్, మహేష్, చంద్రశేఖర్ విద్యార్థులను అభినందించారు.

మొగద్‌దగడ్‌లో పంటల వివరాలు నమోదు

కౌటాల, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): మండంలోని మొగడ్‌దగడ్ గ్రామంలో బుధవారం జిల్లావ్యవసాయాధికారి రావూరి శ్రీనివాసరావు పంటల వివరాలను క్రాప్‌బుక్కింగ్ యాప్‌లో అప్‌లోడ్ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులు క్రాప్‌బుక్కింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఇది పంటవిక్రయ సమయంలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు కవిత, ఘన్‌శ్యాం, రైతులు పాల్గొన్నారు.

రేపు నెట్‌బాల్ ఎంపిక పోటీలు

ఆసిఫాబాద్ రూరల్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలోఅండర్-14నెట్‌బాల్ ఎంపిక పోటీలు ఈనెల 29న నిర్వహిస్తామని డీఈవో యాదయ్య, క్రీడల ప్రధానకార్యదర్శి వెంకటేశం, ప్రిన్సిపాల్ మహేశ్వర్ తెలిపారు. జిల్లాలోని అన్నిపాఠశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బీమాపై రైతులకు అవగాహన

జైనూర్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): మండల సహకారబ్యాంక్ ఆధ్వర్యంలో బుధవారం మార్లవాయిలో రైతులకు బీమా పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాబార్డ్ కన్సల్టెంట్ రాంరెడ్డి మాట్లాడుతూ రైతులు బ్యాంకులో ఖాతాలు తప్పనిసరిగా తెరుచుకోవాలన్నారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సహకారబ్యాంక్ మేనేజర్ సత్యశివాని, సెక్రెటరీ రాథోడ్ ప్రకాష్, రైతులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

కెరమెరి, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దసాకడ, కెరమెరిలో గ్రామాల్లో బుధవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు, నాబార్డు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రుణాలు, తదితరసేవలపై కళాజాతా బృందం తోపాటల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీజీబీ మేనేజర్ శ్రీపాద్, వీవో రమేష్, గ్రామపటేళ్లు సోంజీ, సోనేరావు, కళాజాతా బృందం సభ్యులు పాల్గొన్నారు.

మహమూద్ సేవలు మరువలేనివి

ఆసిఫాబాద్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): ఎంఎం హెల్ప్‌లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత బీఆర్ఎస్ నాయకుడు ఎండీ మహమూద్ సేవలు మరువలేనివని సంస్థ అధ్యక్షుడు ఎండీ అహ్మద్ అన్నారు. మహమూద్ వర్ధంతి సందర్భంగా బుధవారం జిల్లాకేంద్రంలోని ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ వసన్ కుమార్, నాయకులు అన్వార్, జాకీర్ హుస్సేన్, సుధాకర్, ముజాహిద్‌పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్షఉద్యోగులు ముందస్తుగా సమ్మె నోటీసును బుధవారం ఎంఈవో రాథోడ్ సుభాష్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు స్వప్న, సంతోష్, దర్మయ్య, నగేష్, అనూప్, సుభాష్, సంతోష్, స్వప్న, పి స్వప్న పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి: కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్ రూరల్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాల్లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దీపక్‌తివారితో కలిసి ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యంపట్ల ప్రత్యేకశ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు సకాలంలో విలువప్రకారం నాణ్యమైనభోజనాన్ని వేడిగా అందించాలన్నారు. శుద్ధమైన నీటిని అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్వోప్లాంట్ నుంచి నీటినమునాలు సేకరించి పరీక్షించాలని, వంట తయారుచేసే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. తాజాకూరగాయలు, నాణ్యమైన సరుకులు వినియోగించాలని తెలిపారు. భోజనానికి ముందు విద్యార్థులు చేతులు శుభ్రపర్చుకునేలా అవగాహన కల్పించాలన్నారు.

మాదకద్రవ్యాలను నియంత్రించాలి..

పాఠశాలల, కళాశాలల విద్యార్థుల భవిష్యత్‌పై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నిషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమానికి జిల్లాసంక్షేమశాఖ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లాపంచాయతీ అధికారి భిక్షపతి, జిల్లాషెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖాధికారి సజీవన్, డ్రగ్ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ కమిషనర్ భుజంగరావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించేందుకు డ్రగ్ పీస్ సొసైటీని ఏర్పాటుచేయాలన్నారు. తద్వారా ప్రజలు, విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, వినియోగం నిరోధించేందుకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అలాగే వాటివినియోగంవల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలన్నారు. మత్తుపదార్థాల వినియోగంవల్ల కలిగే నష్టాలను అర్థమయ్యేలా ర్యాలీలు, వ్యాసరచన, చిత్రలేఖనం తదితరాలను నిర్వహించాలన్నారు. ఎక్కడైనా మత్తు పదార్థాల నిలువలు ఉన్నట్లయితే వెంటనే 100, హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ 14446కు సమాచారం అందించాలన్నారు.

జిల్లాలో కుష్టువ్యాధి వ్యాప్తిని అరికట్టాలి..

జిల్లాలో కుష్టువ్యాధి వ్యాప్తిని నిరోధించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లాలోని కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలోని లోనవెల్లిలో కొన్ని కేసులను గుర్తించామన్నారు. ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు తమపరిధిలో ప్రజలకు కుష్టువ్యాధి నియంత్రణపై అవగాహన కల్పించాలన్నారు. శరీరంపై మచ్చలు కనిపించిన వెంటనే చికిత్స చేసుకునే విధంగా తెలియజేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు వివరించాలన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని కార్యదర్శుల ద్వారా డిసెంబరు 2 నుంచి 15వరకు 15రోజులపాటు ప్రత్యేకప్రచారం నిర్వహించాలన్నారు. దహెగాం, కౌటాల, లోనవెల్లి గ్రామాల్లో 102 కేసులు గుర్తించామని, నియంత్రణ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన గ్రామాల్లో రక్తనమూనాలు సేకరించి సికిల్‌సెల్ పరీక్షలు నిర్వహించి నివేదికలు అందించాలని తెలిపారు. జిల్లాలో మూడు ప్రత్యేకబృందాలను ఏర్పాటుచేసి ఈనెల29నుంచి మూడురోజులపాటు నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కుష్టువ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం నుంచి సహాయం అందిస్తామని తెలిపారు. కుష్టువ్యాధి ఎవరికైనా రావచ్చని ముఖ్యంగా చర్మానికి, నరాలకు సోకుతుందన్నారు. వ్యాధిలక్షణాలు బహిర్గతం కావడానికి సగటుగా 3నుంచి 5సంవత్సరాల సమయం పడుతుందని తెలిపారు. ఈవ్యాధి ఎండీటీ చికిత్సతో ఆరునెలల నుంచి 12నెలల్లో పూర్తినయం అవుతుందన్నారు. ప్రారంభదశలోనే గుర్తించి సరైన చికిత్స అందించిన ట్లయితే విలువైన ఫలితాలు ఉంటాయని తెలిపారు. జిల్లాలో కుష్టు వ్యాధి నివారణకు ప్రతిఒక్కరూ సహకరించాలని తెలిపారు.

కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం



కలెక్టరేట్ ఎదుట బైఠాయించిన విద్యార్థి సంఘాల నాయకులు

ఆసిఫాబాద్ రూరల్, నవంబరు 27 (ఆంధ్ర జ్యోతి): మృతిచెందిన విద్యార్థిని శైలజ కుటుం బానికి మద్దతుగా విద్యార్థి, ప్రజా,యువజన సంఘాల నాయకుల పిలుపు మేరకు చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. విద్యార్థులు కలెక్టరేట్ లోనికి వెళ్లడానికి ప్రయ త్నించగా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి అడ్డుకున్నారు. దీంతో వారంతా కలెక్టరేట్‌ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు.

ఉన్నతాధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్..

విద్యార్థినిశైలజ మృతికి ఇప్పటికే పాఠశాల ప్రిన్సిపాల్ తోపాటు నలుగురిని సస్పెండ్‌చేయగా జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారులతోపాటు ఏటీడీవోను కూడా సస్పెండ్ చేయాలంటూ విద్యార్థిసంఘాల నాయకులు కలెక్టరేట్ ఎదుట బైఠాయించారు. ధర్నా తరువాత కొంత మంది వెళ్లి కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు వినతిపత్రం అందజేశారు. శైలజ కుటుంబాన్ని ఆదుకోవాలని, ఉన్నతాధికారులను సస్పెండ్‌చేయాలని లేదంటే ఆందోళన కొనసాగిస్తామని పేర్కొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): విద్యార్థి, ప్రజా, యువజన సంఘాలు ఇచ్చిన విద్యాసంస్థల బంద్ బుధవారం పట్టణంలో విజయవంతం అయింది. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు ముందస్తుగా బంద్ ప్రకటించగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను వివిధ సంఘాల నాయకులు వెళ్లి బంద్ చేయించారు. జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థలబంద్ విజయవంతం అయింది. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు దినకర్, సాయికృష్ణ, చిరంజీవి, టీకానంద్, కార్తీక్, మాలశ్రీ, తిరుపతి, శ్రావణి, ప్రణయ్, మెంగాజీ, ఉపేందర్, శ్రీకాంత్, మారుతి, రాజ్‌కుమార్, సోమేశ్వర్, వికాస్, మహేష్, రాకేష్, సతీష్, భీంరావు, పురుషోత్తం, తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

బెజ్జూరు/కెరమెరి/చింతలమానేపల్లి/దహెగాం: విద్యార్థిని శైలజ మృతికి సంతాపకంగా మాలి సంఘం, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఇచ్చిన బంద్ పిలుపు బుధవారం విజయవంతం అయింది. మండలాల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛందంగా మూసివేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గిరిజన ఆదర్శ క్రీడాపాఠశాలను సందర్శించిన కలెక్టర్



వంటగదిని పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని గిరిజన ఆదర్శక్రీడా బాలికల పాఠశాలను బుధవారం కలెక్టర్ వెంకటేష్ దోత్రే సందర్శించారు. ఈ సందర్భంగా భోజనం తయారు చేసే విధానాన్ని, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని తెలుసుకున్నారు. వంటమనుషులతో మాట్లాడారు. స్టోర్‌రూంలోకి వెళ్లి పాఠశాలకు సప్లయి అవుతున్న బియ్యం, నూనె, ఇతర సామగ్రిని వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలో పిల్లల ఆరోగ్యం గురించి ఏఎన్ఎంను అడిగి తెలుసుకున్నారు. భోజన, వసతి సదుపాయాలు మెరుగ్గా ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రభుత్వం సూచించిన మెనూప్రకారం భోజనం పెట్టాలన్నారు. లేకపోతే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం క్రీడాకారులను అభినందించారు. ఆయన వెంట ట్రైబల్ వెల్ఫేర్ డీడీ రమాదేవి, ఏటీడీవో చిరంజీవి, హెచ్‌ఎం జంగు, క్రీడాధికారిణి మీనారెడ్డి, వార్డెన్ సాయిబాబా, కోచ్‌లు అరవింద్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

శైలజ మృతికి ప్రభుత్వానిదే బాధ్యత



మాట్లాడుతున్న డీఎస్‌వో జిల్లా అధ్యక్షుడు వాగ్మారె సంబాజీ

జైనూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజమృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డీఎస్‌వో జిల్లా అధ్యక్షుడు వాగ్మారె సంబాజీ అన్నారు. మండలకేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థిని కుటుంబానికి 50లక్షల రుపాయలు ఎక్స్‌గ్రేషియాతోపాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సంక్షేమహాస్టళలో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు.

స్థానికబాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో కలిసి వాంకిడిఘటనపై నిరసన తెలిపారు. సమావేశంలో ప్రజాతంత్ర విద్యార్థిసంస్థ డీఎస్‌వో రాష్ట్ర నాయకులు కుటికెల శంకర్, విద్యార్థులు ఆత్రం రాజు, మడావి శ్రీలత, మమత, కవిత, ఆత్రం లావణ్య, సోయం కవిత తదితరులు పాల్గొన్నారు.